# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 09 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8





బడ్జెట్‌లో విద్యారంగానికి

## ప్రాధాన్యతగా గుర్తించాలే..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): రాష్ట్రంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగాన్ని ప్రాధాన్యతారంగంగా గుర్తించి 20 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టీరింగ్ కమిటీ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం వలన విద్యారంగంలో మౌలిక వసతులు అభివృద్ధి జరిగి ఆకర్షణీయమైన వాతావరణం ఏర్పడి విద్యార్థుల నమోదు శాతంపెరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన తప్పుడు విధానాలు ఈ ప్రభుత్వం అనుసరించకుండా ఆ విధానాలను గుణపాఠంగా తీసుకొని విద్యారంగాన్ని అభివృద్ధికరమైన రీతిలో సంస్కరించే విధంగా విధానాలను తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనేక పాఠశాలల్లో సౌకర్యాల కొరతతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా

మిగతా2లో






రాగూర్ సినిమాలోని..

# సీన్ రిపీట్

- ఆస్పత్రిలో చనిపోయి నాలుగు రోజుల తర్వాత కూడా ట్రీట్మెంట్
- లక్షల్లో బిల్లు కాజేసి చివరికి శవం అప్పగింత
- న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగిన బాధిత కుటుంబీకులు

శేరిలింగంపల్లి జోన్ ప్రతినిధి, ఫిబ్రవరి8 (నినాదం న్యూస్): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థ న్యూరో ఆస్పత్రిలో మరోసారి రాగూర్ సినిమాలోని సీన్ రిపీట్ అయింది. న్యూరో సమస్యతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ చనిపోయి మూడు, నాలుగు రోజుల తర్వాత కూడా ట్రీట్మెంట్ చేసి లక్షల్లో బిల్లు కాజేసి చివరికి శవాన్ని అప్పగించారంటూ బాధితులు మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా నందునూరు గ్రామానికి చెందిన జి. సుహాసిని (26) డిగ్రీ పూర్తిచేసుకుని ఇంటి దగ్గరే ఉండేది. అయితే గత నెల 10వ తేదీన ఆమె కళ్లు తిరిగి పడిపోయింది. వారి బంధువులు వెంటనే

మిగతా2లో

కేయూ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో

## జాతీయ సెమినార్

కేయూ వైస్ ఛాన్సలర్

ఆచార్య ప్రతాపరెడ్డి




2లో

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




వివరాలు 2లో

దేశ ప్రయోజనాలకు అనుగుణంగా

# కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**మల్లాపూర్, ఫిబ్రవరి 08 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామ డి 29 కెనాల్‌లోని కల్వర్టు కింద ఉన్న ఇనుప రాడ్డుకి మహిళ మృతదేహం తట్టుకొని ఉందని సమాచారం మేరకు మల్లాపూర్ ఎస్సై కె రాజు గుర్తుతెలియని మహిళ డెడ్ బాడీ బయటకు తీశారు. మహిళా ఆకుపచ్చ చీర, మెరూన్ రంగు జాకెట్టు ధరించి ఉందని ముత్యంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ముబీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె రాజు తెలిపారు.

## ఢిల్లీ పీఠంపై బిజెపి బంపర్ విక్టరీ

- బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 08(నినాదం న్యూస్ ):** దేశ రాజధాని ఢిల్లీ పీఠంపై బిజెపి బంపర్ విక్టరీ కొట్టిందని, 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ఆ పార్టీ హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి గుండెకాయ లాంటి ఢిల్లీలో అవినీతిని అంతం చేసి, అభివృద్ధి పథంలో ఢిల్లీని నడిపించేందుకు బిజెపి కృషి చేస్తుందన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యతగా గుర్తించాలే..

(మొదటిపేజీ తరువాయి..)
నీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్స్, వాష్‌రూంలు, పారిశుద్ధ్యం సరిగా నిర్వహణ లేక పాఠశాలలు ఇబ్బందికర వాతావరణంలో నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాఠశాలల్లో సౌకర్యాల లేమితో విషపురుగులు ప్రవేశించి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ క్రమంలో నిధుల కేటాయింపు జరిగి సౌకర్యాల కొరత లేకుండా పూరించాలన్నారు పాఠశాలలు సరైన వాతావరణంలో తరగతులు నిర్వహణ జరగాలంటే కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యారంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయింపు ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి సభ్యులు రమణారెడ్డి, సేవా నాయక్, ప్రవీణ్, తిరుపతి, జగపతిరావు, శివశంకర్, రాంసింగ్, వీరేశం, వీరయ్య, ప్రభాకర్, మౌనిక, పల్లవి, విజయకుమార్ పాల్గొన్నారు.

# ఠాగూర్ సినిమాలోని సీన్ రిపీట్







(మొదటిపేజీ తరువాయి..)
సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్యం అందడం లేదని, పరిస్థితి క్రిటికల్ గా ఉందని చెప్పడంతో వారు అక్కడి డాక్టర్ ను సంప్రదించగా చెన్నైకి కానీ లేదా హైదరాబాద్ కు కానీ తరలించాలని సూచించారు. దాంతో మృతురాలిని నగరంలోని మియాపూర్ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుండి సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇప్పటి వరకు ఆమెకు వైద్యానికి అయిన రూ.13 లక్షలను బాధితులు ఆస్పత్రికి చెల్లించారు.మరో రూ.5 లక్షలు కట్టాల్సి ఉంది. అయితే శుక్రవారం అర్ధరాత్రి ఆస్పత్రి యాజమాన్యం మృతురాలి బంధువులకు కాల్ చేసి యువతి సీరియస్ గా ఉందని డబ్బులు కట్టి వెంటనే ఇక్కడి నుండి తరలించాలని లేదంటే తామే మాస్క్ తీసేస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిన బాధితులు యువతిని అంబులెన్స్ ద్వారా నిమ్స్ ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే అంబులెన్స్‌లో పేషెంట్‌ను తీసుకువెళ్తుండగా అందులో వెళ్తున్న ఆస్పత్రి అటెండర్ మధ్యలోనే వదిలేసి వెళ్లాడని, అక్కడ మరో వ్యక్తి తమతో పాటు నిమ్స్ ఆస్పత్రికి వచ్చాడని తెలిపారు. ఆస్పత్రికి వెళ్లి డాక్టర్లకు చూపించగా పేషెంట్ చనిపోయిందని అక్కడి డాక్టర్లు తెలిపారు. దీంతో మృతురాలి బంధువులు మృతదేహాన్ని తిరిగి మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఇదే విషయం పై సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సీఈఓ డాక్టర్ వెంకటేష్ నాయుడును వివరణ కోరగా లీగల్ నోటీసు తీసుకుని వస్తే మాట్లాడుతా లేదంటే మాట్లాడను అంటూ మీడియా మీద చిందులు తొక్కారు. నా ప్రెమిసెస్ లోకి ఎందుకు వచ్చారు. మీకేం పని అంటూ దురుసుగా వ్యవహరించారు. సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సిబ్బంది సైతం తమ పై భౌతిక దాడికి యత్నించారని మృతురాలి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాలంటూ కమ్యూనిస్టు నాయకులు ధర్నా చేపట్టారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శోభన్, అనిల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




**వరంగల్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ను సవరించి రాష్ట్రానికి న్యాయం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద దాహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడిదారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను తగ్గించి ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని మరోవైపు ఉన్నత వర్గాలకు పెట్టుబడిదారులకు సబ్సిడీలు రాయితీలు కల్పించారని అన్నారు. బడ్జెట్ రాబట్టడానికి ప్రజలపై భారాలు వేసేందుకు కుట్రలు చేశారనిఆరోపించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఆహార భద్రతకు నిధులు తగ్గించి తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మద్దతు ధర కల్పించేందుకు, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ను సవరించి దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను గుర్తించి తగిన విధంగా బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ఇచ్చి కేంద్ర ప్రభుత్వ వివక్షతను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నగర నాయకులు ఎగ్గెని మల్లికార్జున్ ఐతమ్ నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజు నలివెల రవి అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య మాలి ప్రభాకర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సెమినార్

- కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాపరెడ్డి




**వరంగల్, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారత సమాజంలో సంకీర్ణ రాజకీయాలు , ప్రజాస్వామ్యం "అనే అంశంపై నిర్వహించబోయే జాతీయ సెమినార్ బ్రోచర్ లను శనివారం కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి, కె.యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, కేయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ మనోహర్‌లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 1960 చివరి దశకం నుండి నేటి 2025 వరకు ప్రాంతీయ పార్టీల భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది భారత సమాఖ్య స్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం మరియు జాతీయ ప్రభుత్వాలకు మూల స్తంభాలుగా ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు కీలకంగా మారాయన్నారు. ప్రస్తుత రాజకీయ పొత్తులు ప్రాంతీయ స్థాయిలో మరొకటి జాతీయస్థాయిలో కొనసాగుతున్నాయని, జాతీయ కూటమి ప్రభుత్వాల్లో ఎక్కువ వాటాను కలిగి ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ప్రాంతీయ ప్రయోజనాలే ధ్యేయంగావ్యవహరిస్తున్నాయని తెలిపారు.కానీ ఇటీవలి రాజకీయ పొత్తులు దేశ ఫెడరలిజం లేదా ప్రజాస్వామ్య సమగ్రత యొక్క స్ఫూర్తిని పెంపొందించడం కంటే అధికారాన్ని సాధించడమే ముఖ్యంగా కనబడుతున్నది. ఇలాంటి సందర్భంలో ప్రాంతీయ పార్టీల రాజకీయ అధికార ప్రభావంతో పాటు, రాజకీయ నిర్మాణాలు మరియు జాతీయ అభివృద్ధిపై వాటి ప్రభావం గురించి చర్చించడం చాలా కీలకం అన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా ప్రభుత్వాలు కొనసాగలేని స్థితి కనబడుతున్నదని అన్నారు. కేయూలో ఐ.సి.ఎస్. ఎస్.ఆర్. న్యూఢిల్లీ, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టిజిసిహెచ్ఈ) కె.యు. యూజీసీ సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించే జాతీయ సదస్సు కు విద్యార్థులు, పరిశోధకులు,మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గద్దం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, రీసెర్చ్ స్కాలర్స్ బి.నరసింహారావు, కేతపాక ప్రసాద్, రూబీనా, కల్లేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

- ప్రభుత్వం ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- శ్రీచైతన్య స్కూల్స్ జోనల్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సుడా చైర్మన్



కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి మండలంలోని చింతకుంట శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓఐపిఎల్ పాఠశాలలో ఘనంగా కరీంనగర్, మంచిర్యాల, సిద్దిపేట, నిజామాబాద్ జోనల్స్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా మేడం జిఎం నాగేంద్ర చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్యా కరీంనగర్ జోన్ ఏజీఎం ఏం రాజు మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి సిద్దిపేట జోన్ ఏజిం మధుసూదన్ రెడ్డి నిజామాబాద్ జోన్ ఏజీఎం సతీష్ రెడ్డి ఏజిఎం సదాశివరెడ్డి జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కొత్తపల్లి ఎంఈవో ఆనంద్ చింతకుంట మాజీ సర్పంచ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.కరీంనగర్ సీబీఎస్ఈ సీఈఓ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య జెండా ఊపి రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులందరూ చదువులోనే కాదు ఆటలలో కూడా రాణించడానికి ఇటువంటి ఆటల పోటీలు దోహదపడతాయని అన్నారు.నేడు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో మన రాష్ట్ర నుంచి అనేకమంది ప్రతిభను కనబరుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు శ్రీలంక మరియు థాయిలాండ్ లో జరిగిన చేస్పోటెర్ జాతీయస్థాయి పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సహస్ర క్రికెట్ అండర్ 19 వరల్డ్ కప్ లో మన రాష్ట్రం నుంచి త్రిష అనే అమ్మాయి జాతీయస్థాయిలో వరల్డ్ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషించడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మానసికంగ మరియు శారీరకంగా అభివృద్ధి చెందాలంటే వాళ్లకి ఆటలు అనేది అవసరమని గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ చదువుల్లో కూడా రాణించాలని నరేందర్ రెడ్డి అన్నారు.
రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్లు కబడ్డీ, కొక్కో, వాలీబాల్, త్రో బాల్, చెస్, క్యారం, 100 మీటర్స్ రన్నింగ్. దాదాపు 60 బ్రాంచుల నుండి,
కరీంనగర్ మంచిర్యాల నిజామాబాద్ సిద్దిపేట జోన్ల నుంచి దాదాపు 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు గెలిచిన జట్ల అందరికీ నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీబీఎస్ఈ సివో ఐపిఎల్ ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు శ్రవణ్ నాయక్, దండి రవీందర్,అస్తపురం తిరుమల,స్వప్న పాల్గొన్నారు.

# అత్యధిక ఫైబర్ కలిగిన 8 కూరగాయలు..!



- ఇంకెందుకు ఆలస్యం

**మీ ఫుడ్ డైట్ లో వీటిని చేర్చండి..!**

ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీర ఆరోగ్యాన్ని పెంచుతాయి. బ్రోకలీ, క్యారెట్లు, బచ్చలికూర, చిలగడదుంపలు, కాలీఫ్లవర్, ఆర్టిచోక్‌లు, బ్రస్సెల్స్ మొలకలు, పచ్చి బఠానీలు పీచుతో నిండి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.
గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అత్యధిక ఫైబర్ కలిగిన 8 కూరగాయలు..! ఇంకెందుకు ఆలస్యం మీ ఫుడ్ డైట్ లో వీటిని చేర్చండి..! ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు జీర్ణక్రియ, ప్రేగు ఆరోగ్యం కోసం చాలా బాగా ఉపయోగపడతాయి. ఈ ఎనిమిది అధిక ఫైబర్ కూరగాయలు జీవక్రియను పెంచుతాయి. అదేవిధంగా రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి. సమతుల్య, పోషకమైన ఆహారానికి సహకరిస్తాయి. అత్యధిక ఫైబర్ కంటెంట్ కలిగిన 8 కూరగాయలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**బ్రోకలీ**
పోషకాలు అధికంగా ఉండే కూరగాయ బ్రోకలీ. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వాపును తగ్గిస్తుంది. బ్రోకలీ అధిక ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్‌తో బరువు నిర్వహణకు సహాయపడుతుంది. 100గ్రా బ్రోకలీలో 2.6గ్రా ఫైబర్ ఉంటుంది.

**క్యారెట్లు**
ఫైబర్ సమృద్ధిగా ఉండే క్యారెట్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను నియంత్రిస్తాయి. క్యారెట్లు బీటా కెరోటిన్‌తో దృష్టిని మెరుగుపరుస్తాయి. మొత్తం గట్ ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని సమర్థిస్తాయి. 100గ్రా క్యారెట్ లో 2.8గ్రా ఫైబర్ ఉంటుంది.

**బచ్చలికూర**
ఫైబర్ అధికంగా ఉండే ఆకుకూర బచ్చలికూర. ఇది జీర్ణక్రియను నియంత్రిస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మొత్తం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. 100గ్రా బచ్చలికూరలో 2.2గ్రా ఫైబర్ ఉంటుంది.

**చిలగడదుంపలు**
పీచు అధికంగా ఉన్న చిలగడదుంపలు గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. జీర్ణక్రియను నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. మెరుగైన రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఎ, పొటాషియం, యాంటీఆక్సి డెంట్‌లను అందిస్తాయి. 100గ్రా చిలగడదుం పలలో 3గ్రా ఫైబర్ ఉంటుంది.

**కాలీఫ్లవర్**
ఫైబర్-రిచ్, తక్కువ కేలరీల కూరగాయ కాలీఫ్లవర్. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మెరుగైన రోగనిరోధక శక్తి కోసం విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది. 100గ్రా కాలీఫ్లవర్ లో 2గ్రా ఫైబర్ ఉంటుంది.


**ఆర్టిచోక్‌లు**
అత్యధిక ఫైబర్ కలిగిన కూరగాయలలో ఒకటి ఆర్టిచోక్‌లు. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరు స్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. లివర్ పనితీరుకు సహకరిస్తాయి. శరీర ఆరోగ్యం కోసం అవసరమైన యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయి. 100గ్రా ఆర్టిచోక్ లో 5.4గ్రా ఫైబర్ ఉంటుంది.

**బ్రస్సెల్స్ మొలకలు**
ఫైబర్‌తో నిండిన బ్రస్సెల్స్ మొలకలు జీర్ణక్రియకు సహాయపడి ఉబ్బరం తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యానికి సహకరిస్తాయి. కడుపులో మంటను ఎదుర్కోవడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీయాక్సిడెంట్‌లను కలిగి ఉంటాయి. 100గ్రా బ్రస్సెల్స్ మొలకలలో 3.8గ్రా ఫైబర్ ఉంటుంది.

**పచ్చి బఠానీలు**
పీచు, మొక్కల ప్రోటీన్లు అధికంగా ఉండే పచ్చి బఠానీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. రక్తంలో చక్కెరను సాధారణ స్థితిలో ఉంచుతాయి. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. సమతుల్య ఆహారంలో అద్భుతమైన అదనంగా నిలిచే అవసరమైన పోషకాలను అందిస్తాయి. 100గ్రా పచ్చి బఠానీలలో 5.7గ్రా ఫైబర్ ఉంటుంది.



# ఖాళీ కడుపుతో గ్లాసుడు నీళ్లలో ఇది చిటికెడు కలుపుకుని తాగితే శరీరంలో జరిగే మ్యాజిక్..





ఇది కడుపును ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, జీవక్రియ రేటును కూడా పెంచుతుంది. ఇందులో లాక్సేటివ్ గుణాలు ఎక్కువగా ఉండి, మెటబాలిక్ రేటును పెంచడంతో పాటు కడుపును క్లీన్ చేస్తుంది. గుండెల్లో మంట, ఉబ్బరాన్ని నల్ల ఉప్పు సులువుగా నివారిస్తుంది. నల్ల ఉప్పు జీర్ణాశయను శుభ్రం చేయడంతో పాటు పైల్స్ ఉన్నవాళ్లకు ఆ సమస్యకు చెక్ పెట్టడంలో సహాయపడుతుంది.నల్ల ఉప్పు చల్లదనాన్ని కలిగి ఉంటుంది. అందుకే ఇది కడుపుకు మంచిది. చలువ చేస్తుంది. అంతేకాదు.. నల్ల ఉప్పులో అనేక పోషకాలు నిండివున్నాయని నిపుణులు చెబుతున్నారు. నల్ల ఉప్పు మీ జీవక్రియ రేటును పెంచే భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి దీనిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. మీ రోజును టీ లేదా కాఫీతో కాకుండా ఆరోగ్యకరమైన రీతిలో ప్రారంభించాలి. దీని కోసం, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నల్ల ఉప్పు నీరు తాగటం వల్ల మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. కాలేయ నిర్విషీకరణకు నల్ల ఉప్పు చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఈ ఉప్పు ప్రత్యేకత ఏమిటంటే ఇది కాలేయ కణాలలో పేరుకుపోయిన మురికిని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నల్ల ఉప్పు నీరు తాగడం వల్ల శరీరంలోని హానికరమైన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. నల్ల ఉప్పు నీరు చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఉదయాన్నే నల్ల ఉప్పు నీరు తాగడం వల్ల చర్మ రంధ్రాలను లోపలి నుండి శుభ్రపరచడంలో సహాయపడుతుంది. నల్ల ఉప్పు నీరు తాగడం వల్ల మలబద్ధకం సమస్య నుండి కూడా బయటపడవచ్చు. ఇది కడుపును ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, జీవక్రియ రేటును కూడా పెంచుతుంది. ఇందులో లాక్సేటివ్ గుణాలు ఎక్కువగా ఉండి, మెటబాలిక్ రేటును పెంచడంతో పాటు కడుపును క్లీన్ చేస్తుంది. గుండెల్లో మంట, ఉబ్బరాన్ని నల్ల ఉప్పు సులువుగా నివారిస్తుంది. నల్ల ఉప్పు జీర్ణాశయను శుభ్రం చేయడంతో పాటు పైల్స్ ఉన్నవాళ్లకు ఆ సమస్యకు చెక్ పెట్టడంలో సహాయపడుతుంది. నల్ల ఉప్పు తీసుకోవడం వల్ల ఎసిడిటీ సమస్య సైతం సులువుగా తగ్గుతుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను సైతం కొంతమేర తగ్గించడంలో నల్ల ఉప్పు ఉపయోగపడుతుంది. సోడియం తక్కువగా ఉండే ఈ ఉప్పుని తీసుకోవడం వల్ల హైబీపీ తగ్గుతుంది. ఈ ఉప్పులో ఎక్కువ ఖనిజాలు ఉంటాయి. ఈ నల్ల ఉప్పుని తింటే జీర్ణక్రియ మెరుగవుతుంది. ఎంత మంచిదైనా కూడా నల్ల ఉప్పుని తీసుకున్నప్పుడు బ్రాండ్‌ని అందులో ఉన్న గుణాలని చూసి కొనాలి. అదే విధంగా, తక్కువ మోతాదులోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.



## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..!

# ఆరోగ్యాన్ని కాపాడండి..!

వాలెంటైన్స్ డే ప్రేమను వ్యక్తీకరించడానికి, శ్రద్ధ చూపించడానికి ఒక సందర్భం. ఈ సందర్భంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే బహుమతి కంటే మెరుగైన మార్గం ఏముంటుంది.. ఈ సంవత్సరం సాధారణ చాక్లెట్లు, పువ్వులకు మించి.. అర్థవంతమైన, ఆరోగ్య స్పృహ కలిగిన బహుమతిని ఎంచుకోండి.

వాలెంటైన్స్ డే స్పెషల్: బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..! ఆరోగ్యానికి బాదం పప్పు.. కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

**పోషకాలతో నిండిన బాదం**

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

**బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్**

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

**మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్**

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

**ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా**

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

**న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్**

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

**నటి శ్రియా శరణ్**

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

**చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్**

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖ౦% నష్టం నుండి రక్షిస్తుంది.

**నటి వాణి భోజన్**

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

**ఆయుర్వేద నిపుణుడు**

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి.

**న్యూట్రిషనిస్ట్ డాక్టర్**

న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి.

ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రత్యేకమైన వాటికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# గొల్లబుద్దారం హైస్కూల్‌కు కంప్యూటర్ల వితరణ

## - ఉదారత చాటిన ఖమ్మం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో 08(నినాదం న్యూస్):** కన్నతల్లిలాంటి ఉన్న ఊరును...అక్షరాలు నేర్పిన బడిని మరవద్దని పెద్దలు చెబుతుంటారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగిన ఓ పూర్వ విద్యార్థులు ఆ మాటను నిజం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహాముత్తారం మండలం గొల్లబుద్దారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యాబుద్దులు నేర్చుకుని ఖమ్మం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగిన సుంకర రాజేశ్వర్‌రావు ఆ పాఠశాలకు విరాళంగా కంప్యూటర్లు అందజేశారు. రాజేశ్వర్‌రావు సతీమణి స్వర్గీయ పూర్ణలత జ్ఞాపకార్థం లక్షా ముప్పై వేల విలువ చేసే పది కంప్యూటర్లు, ఎనిమిది సీసీ కెమెరాలను ఉన్నత పాఠశాలకు విరాళంగా అందజేశారు. అలాగే గరిమిళ్ళ మోహన్ రెడ్డి రూ.30 వేల విలువ చేసే కంప్యూటర్లను అందించగా సుంకరి సుధాకార్ రూ.30వేల విలువ చేసే డెస్క్ బెంచీలను అందజేశారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా ఏసీజీ మందల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయంతో విరాళాలు అందించిన వారికి ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతమైన గొల్లబుద్దారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని వీరిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని వ్యక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్మన్ రామిడి సునిత, మలహార్, మహాముత్తారం ఎంఈఓలు లక్ష్మణ్ బాపు, పాశం సంజీవరెడ్డి, జయశంకర్ సారస్వత సమితి వ్యవస్థాపకులు గడ్డం లక్ష్మయ్య, స్థానిక హెచ్‌ఎం, రామునాయక్, గ్రామపెద్దలు లక్ష్మీనారాయణ, సశిరాల మల్లయ్య, బోడ్డు సమ్మయ్య, కాటం తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, క్రాంతి, రమేశ్ కుమార్ లక్షిలోణ్, వంగపల్లి శాంకర్, రాజునాయక్, రమేశ్ కుమార్, షాహిద్, శ్రీనివాసరావు, మల్లి ఖర్చున్, తిరుమల పాల్గొన్నారు.

# గురుకులాలపై నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు...?





- ముగ్గురు విద్యార్థులకు వాంతులు, విరోచనాలు
- చికిత్స నిమిత్తం గుడూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై చర్యలేవి ?
- విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి..
- లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ డిమాండ్

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 08(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది.. పాఠశాలలో అందించిన భోజనం తిన్నానంతారం విద్యార్థులు అవస్థకు గురై గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గుగులోతు శివవర్మ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం గురైందని ముఖ్యంగా గిరిజన విద్యార్థుల హక్కులను ప్రభుత్వం గాలి వదిలేసిందని విమర్శించారు..నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ ఆహారాన్ని అందించేలా చర్య తీసుకోవాలని అన్నారు..విద్యార్థుల భద్రత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని శివవర్మ నాయక కోరారు.నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి అని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలు కావచ్చు.ఆశ్రమ పాఠశాలలు కావచ్చు వాటిలో తరచుగా జరిగే సంఘటనలపై బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు బానోతు జవర్లల్ నాయక్,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు భూక్యా తరుణ్ నాయక్,వంశీ నాయక్,ఉపేందర్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసిన

# వ్యక్తుల పై కేసు నమోదు

**నర్సంపేట, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్):**
నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామం లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సిఐ రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మపల్లి గ్రామానికి చెందిన రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పేరడులో కొంత మంది వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు సమాచారం అందిందన్నారు.తవ్వకాలు జరిపిన ప్రదేశానికి వెళ్లి చూడగా జేసీబీ ఉన్నదన్నారు.మండల గిర్దావర్ ఎండి. రజాక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. తవ్వకాలు చేసిన వేణుగోపాల్, గడ్డం నరేందర్, గొడుగు నగేష్, కన్నెబోయిన పెద్ద రాజు, కాసమళ్ళ నరేష్, తుమ్మ వినోద్, నాంపల్లి రామకృష్ణ, బీక్సపతి, శ్యామ్ ల పై కేసు నమోదు చేశామని రమణమూర్తి తెలిపారు. మండల పరిదిలో అవరైన గుప్త నిధుల కొసం తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తిసుకోబడుతుందని సి ఐ తెలిపారు.

## ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న బిజెపి

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 08(నినాదం న్యూస్ ):**
బీజేపీ ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడు తూ ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిలో కొరుక్కుపోవడంతో విసుకు చెందిన ఢిల్లీ ప్రజలు భారీ మెజార్టీతో బిజెపి పార్టీకి పట్టం కట్టారన్నారు..భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని గత పది సంవత్సరాల్లో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఆమ్ ఆద్మీ పార్టీని ఓటు మీ బాట పట్టించి,బిజెపి పార్టీ ఢిల్లీ పీఠాన్ని కైవసం దక్కించు కుందన్నారు.మూడుసార్లు జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదని జీరో సీట్లతో హైట్రిక్ ను సొంతం చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందన్నారు...వచ్చే తెలంగాణ రాష్ట్రం సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండాను తెలంగాణ రాష్ట్రంలో ఎగరవేస్తామన్నారు..

## అనంతగిరిలో బిజెపి నాయకుల సంబరాలు



**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయంసాధించడం పట్ల అనంతగిరి చౌరస్తా సెంటర్లో బిజెపి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రధాని స్వాగతిస్తున్నారని అన్నారు. పేద మధ్యతరగతి వర్గాల సంక్షేమమే బిజెపి లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏలేటి వెంకటేశ్వర రెడ్డి, కొత్తూరు రంగాచారి, వెంకట్ రెడ్డి, రఘు, సిద్దయ్య, రామారావు ,వెంకట నరసయ్య, సైదులు బూత్ అధ్యక్షులు సాయిరాం, చంటి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా రాయపూడి



**కోదాడ, ఫిబ్రవరి 8(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియమక పత్రాన్ని శనివారం అందజేశారు.. కోదాడ పట్టణంలోని సత్యబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటనారాయణ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన అధ్యక్షునికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తన దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యబాబు వంగవీటి శ్రీనివాసరావు పైడిమర్రి వెంకట్ నారాయణ పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యామన్‌పల్లిలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**మహాముత్తారం, ఫిబ్రవరి 08(నినాదం):** 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ గడ్డ మీద కాషాయం జెండా ఎగురడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లిలో బీజేపీశ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఢిల్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ అధిక మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల శనివారం యామన్‌పల్లిలో నాయకులు నినాదాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ మాట్లాడుతూ ప్రజల మనసులో ప్రధాని మోడీ ఉన్నారని, మోడీ నాయకత్వంలో దేశంలో బీజేపీ పార్టీ తిరుగు లేని శక్తి గా ఎదిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు, బూత్ అధ్యక్షులు నరేష్, రమేష్, కిరణ్. నాయకులు వంశీ, నితిన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా కుల గణన

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 8 ( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ఆరోపించారు శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ మెప్పుకోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభాను తగ్గించి రాష్ట్రంలో 40 లక్షల మంది బీసీలను హత్య చేసిందని విమర్శించారు. 2011లో నిర్వహించిన సమగ్ర కుల గణన సర్వేలో మున్నూరు కాపులు 25 లక్షల మంది ఉంటే ప్రస్తుతం నిర్వహించిన సర్వేలో 13 లక్షల మందిని చూపించడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మున్నూరు కాపులు ఎదుగుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. మూడు శాతం ఉన్న ఓసీలను 10 శాతానికి పెంచడం పట్ల కుట్ర దాగుందని పేర్కొన్నారు. త్వరలోనే బీసీలు,



బీసీ ఉప కులాల తో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి బీసీల వాటాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కుల గణన సర్వే కాదని రాహుల్ గాంధీ సర్వే అని ఎద్దేవా చేశారు. కొంతమంది బీసీ నాయకులు ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ బీసీలకు అన్యాయం జరుగుతున్న మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. మున్నూరు కాపుల సభ్యత్వాలు 18 లక్షలు ఉంటే 13 లక్షల 60 వేల జనాభా ఎలా ఉంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు నల్లగుంట్ల అయోధ్య, దేగల జనార్ధన్, బుక్క రాంబాబు, దంతాల రాంబాబు, మనోహర్, సందీప్, కడియం శ్రీను, గోనె సందీప్, అశోక్ వైద్యం సతీష్, బుక్క ఉపేందర్, దంతాల వెంకటేశ్వర్లు, అశోక్, దంతాల కొండల్, పరెడ్డి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8(నినాదంన్యూస్):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో దాసరి కిషోర్ (బ్రిక్స్) కంపెనీలో పాఠశాలకు వెళ్లని బాలలను గుర్తించిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ డిసిపియు, చైల్డ్ లైన్ వారి సహాయంతో శనివారం పాఠశాలలో చేర్పించారు. బ్రిక్స్ కంపెనీకి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని బడిలో చేర్పించేందుకు ఒప్పించారు. అలాగే బ్రిక్స్ కంపెనీ యజమాని డి కిషోర్ తో మాట్లాడి వారు బడికి వెళ్లడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఒప్పించారు. అనంతరం వారిని తీసుకుని వెళ్లి కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలో పదిమంది పిల్లలను చేర్పించారు. వారు ఎన్ని రోజులు ఉంటే అన్ని



రోజులు పాఠశాలలో చదువుకునే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో మాట్లాడి వారిని చేర్పించారు. బడి బయట బాలలను తీసుకొచ్చి బడిలో చేర్పించడం హర్షణీయమని చెప్పారు. బాల కార్మికుల నిర్మూల కోసం పనిచేస్తున్న స్కోప్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య, స్కోప్ సోషల్ మొబిలైజర్ బి నరసింహ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ గెలుపుతో ఘనంగా సంబరాలు

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 5 నినాదం న్యూస్:** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీపై విశ్వాసం ఉంచి బీజేపీని గెలిపించారని అన్నారు. దేశంలో గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే గెలిపించాయని అన్నారు.ఆప్ అవినీతి ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు విశ్వసించలేదని అన్నారు. దేశంలో బిజెపికి పోటీ లేదని మరోసారి రుజువైందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశంలో బలహీనమైతుందన్న విషయం మరోసారి బహిర్గతమైందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతుందని అన్నారు.ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.కేవలం ఒక సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు.తెలంగాణ



రాష్ట్రంలో కూడా ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పల్సా మల్సూర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రాంరెడ్డి, ఉప్పు శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, పేర్వాల లక్ష్మణరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండగాని జానీ గౌడ్, జిల్లా నాయకులు కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, సూరక శైలేందర్, వాంకుడోత్ శ్రీనివాస్, పంతంగి సాలయ్య, పిడమర్తి నాగేశ్వరి, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవానికి స్థలం పరిశీలన..



**కోదాడ, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను సేవాలాల్ కమిటీ సభ్యులతో కోదాడ రాజ్యస అధికారి సూర్యనారాయణ కోదాడ బైపాస్ దగ్గరలో ఉన్న శ్రీనివాస్ గారి స్థలంలో పరిశీలించిన చేసి ఆ స్థలంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఉత్సవ కమిటీ కన్వీనర్ గా బాబు నాయక్, కో కన్వీనర్ భూక్యా రవి నాయక్, గౌరవ అధ్యక్షుడు ధరావత్ హాజీ నాయక్, ధరావత్ స్వామి నాయక్, బర్మావత్ రాజు నాయక్,గుగులోతు రాము నాయక్, ధరావత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవాలు



**చింతపల్లి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయ దంకా మోగించిన సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్, అడ్వకేట్ గుర్రం వెంకటరమణ, జిల్లా రైతు మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఎన్నం శేఖర్, నాయకులు కుక్కడపు రామకృష్ణ, మోర వెంకటరమణ, ఎండి. జహంగీర్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, ధరణిపతి రమణారావు, నాళ్ల శివ కుమార్, సైదులు, గొడుగు శ్రీనివాస్, అక్కోజి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా
### -మూడు ట్రాక్టర్లు సీజ్

**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల తమ్మర గ్రామ శివారులో జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన నాగరాజు,ఉపేందర్, వీరబాబు, శేఖర్ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను, పట్టుకోవడం జరిగిందని అన్నారు. మూడు ట్రాక్టర్ల పై ఓనర్లపై, డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు..ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుక ను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):** కోదాడ టౌన్ అవుట్డోర్ సబ్ స్టేషన్ లోని 11 కె. వి టౌన్ 4 , టౌన్ 2 ఫీడర్ పరిధిలో ఉన్న విద్యుత్ సరఫరాలో ఆదివారం అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ భానోత్ నాయక్ తెలిపారు. పాత విద్యుత్ తీగలను తీసి కొత్త విద్యుత్ తీగలను మార్పిస్తున్నట్లుగా, ఫీడర్ల కింద ఉన్న చెట్లను తొలగించినట్లుగా తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని, ఈ రెండు ఫీడర్ల పరిధిలోని భవాని నగర్, నయా నగర్ , శ్రీరంగాపురం , విజయవాడ రోడ్డు , గణేష్ నగర్, గోపిరెడ్డి నగర్, ప్రజల సహకరించాలని కోరారు.